క్లుప్తంగా

పరామర్శ

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన మాలోత్ రాహుల్ ఈతకు వెళ్లి మృతి ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సీతక్క గురువారం పమార్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ, సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, ఏడుకొండలు, భూక్య సుక్కు, లింగారెడ్డి, రవి, సమ్మిరెడ్డి, రణదీప్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



ములుగు రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలోని శ్రీనగర్ క్రాస్ వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనగర్ గ్రామానికి చెందిన బానోత్ శ్రీనివాస్ మల్లంపల్లిలో గురువారం జరిగే సంతకు కూరగాయల కోసం వెళ్లాడు. కూరగాయల కొనుగోలు అనంతరం దిచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. మల్లంపల్లి భవాణి స్కూల్ వద్ద శ్రీనగర్ రోడ్డు క్రాస్ అవుతుండగా హనుమకొండ నుంచి ములుగు వైపు వస్తున్న డీసీఎం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. గమనించిన గ్రామస్తులు ప్రథమ చికిత్స కోసం ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి తరలించారు.

భక్తుడికి గాయాలు..



ఎస్ఎస్ తాడ్వాయి: రోడ్డు ప్రమాదంలో భక్తుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మేడారం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నడికూడకు చెందిన మహేష్ సమ్మక్క–సారలమ్మలను దర్శించుకునేందుకు మేడారం వచ్చారు. తిరుగు ప్రయాణంలో మేడారం సమీపంలోని కొత్తూరు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో మహేష్ తీవ్రంగా గాయపడగా స్థానికులు వైద్యం కోసం వస్రా తరలించారు.

గంజాయి తాగిన యువకుల అరెస్ట్

గణపురం: గంజాయి తాగిన యువకులను అరెస్టు చేసిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో మండల కేంద్రానికి చెందిన పూజారి సాయికమల్, గౌరిశెట్టి సాయితేజ ద్విచక్ర వాహనంపై అనుమానస్పదంగా పారిపోతుండగా అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకుని విచారించగా గంజాయి సేవించినట్లు తెలిపారు. అనంతరం వారిని తనిఖీ చేయగా వారి వద్ద 150 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. మొబైల్ ఫోన్, స్కూటీని స్వాధీనం చేసుకుని ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి పరకాల సబ్‌జైలుకు రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

సోదరభావంతో కలిసి ఉండాలి

ఎమ్మెల్యే సీతక్క

ఏటూరునాగారం: హిందూవులు, ముస్లింలు సోదరభావంతో కలిసి ఉండాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గురువారం మండల కేంద్రంలో బక్రీద్ పర్వదినం సందర్భముగా సీతక్క ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు, అలాగే హిందువులకు తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. మత ఘర్షణలకు తావివ్వకుండా, మానవతా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు, మండల నాయకులు, యూత్ నాయకులు గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కంఠ మహేశ్వరుడికి ప్రత్యేక పూజలు

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంలోని కంఠ మహేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే ధనసరి సీతక్క గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ, సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, ఏడుకొండలు, భూక్య సుక్కు, లింగారెడ్డి, రవి, సమ్మిరెడ్డి, రణదీప్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ములుగు రూరల్: కంఠ మహేశ్వరస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే సీతక్క



ఏటూరునాగారం: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీతక్క

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలకు వెళ్లి మొక్కులు సమర్పించుకున్నారు. ఏకాదశి నాడు దేవతలను మొక్కడంతో కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ముప్పనపల్లిలోని లక్ష్మీదేవరను గంగా స్నానానికి నాయకపోడు కులస్తులు డోలీల మధ్య తీసుకుపోయి వచ్చి గుడివద్ద మొక్కులు చెల్లించుకున్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సుదర్శనస్వామి సాయిబాబా ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకాలను నిర్వహించి అర్చనలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు హారతి కార్యక్రమాన్ని చేపట్టారు.



ఏటూరునాగారం: పూజలు చేస్తున్న భక్తులు

అందుబాటులో వరి విత్తనాలు

వాజేడు: మండల కేంద్రంలోని సహకార సంఘంలో రైతులకు అందుబాటులో అమ్మకానికి సిద్ధంగా వరి విత్తనాలు ఉన్నట్లు సంఘ సెక్రెటరి సోమ సత్య నారాయణ గురువారం తెలిపారు. ఎంటీయూ 1061 రకం 200 బస్తాలు, ఎంటీయూ 1064 రకం 120 బస్తాలు, బీపీటి రకం 120 బస్తాలు ఉన్నట్లు చెప్పారు. ఎంటీయూ 1061 రకం 25 కేజీలు రూ.1059, ఎంటీయూ 1064 రకం 25 కేజీలు రూ.850, బీపీటి రకం 25 కేజీలు రూ.888 చెల్లించి రైతులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

పేదలకు అండగా కేంద్ర ప్రభుత్వం



ప్రజలతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ములుగు రూరల్: నిరుపేదలకు అండగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాపూర్ బూత్‌లో మేరా బూత్ సభసే మజా బూత్ కార్యక్రమంలో భాగంగా తమిళనాడుకు చెందిన ప్రభారి తమిళరాసన్‌తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం నరేంద్రమోదీఆధ్వర్యంలో దేశంలో తొమ్మిది సంవత్సరాలుగా సురిపాలన అందిస్తున్నారని అన్నారు. కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ ఎండా ఎగిరే విధంగా కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతి రాకేష్‌రెడ్డి, దేవ్‌సింగ్, సిద్దార్థ్, గణపతి, కుమార్, అఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్



ఏటూరునాగారంలో అలయ్‌బలయ్ చేసుకుంటున్న ముస్లింలు



కన్నాయిగూడెం: ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

ఏటూరునాగారం: త్యాగానికి ప్రతీక బక్రీద్ అని పలువురు పేర్కొన్నారు. మండలంలో బక్రీద్ వేడుకలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా మజీద్‌లు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్న పెద్దా తేడా లేకుండా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలయ్‌బలయ్ చేసుకున్నారు. అంతేకాకుండా ప్రత్యేక వంటలు తయారు చేసి తెలిసిన వారికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మజీద్ అధ్యక్షుడు ఎండీ.వలిబాబా, సలీం, ఖాజా, ఘని, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలో బక్రీద్ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని లక్ష్మీపురం, ముప్పనపల్లి, దేవాదూల, కన్నాయిగూడెంలోని ముస్లిం మతపెద్దలు మజీద్‌ల్లో ప్రార్థనలు చేశారు.



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

మావోయిస్టులకు సహకరించొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై భవాని సేన్

మహాముత్తారం: మావోయిస్టులు గ్రామాల్లోకి వస్తే ఎవరు సహకరించొద్దని ఎస్సై సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని నిమ్మగూడెంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామస్తులకు గుడుంబా వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. గ్రామంలోకి అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినట్లు తెలిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఎస్సై వెంట సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు

మహదేవపూర్: మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తప్పవని ఎస్సై–2 భవానిసేన్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాంలో భాగంగా గురువారం మండలంలోని పెద్దంపేట గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

టమాట @ సెంచరీ



ములుగు: ప్రతి రోజు అన్ని కూరల్లో విరివిగా ఉపయోగించే టమాట ధర ఆకాశాన్ని అంటుకుంది. తొలి సారిగా ములుగు ఏజెన్సీలో కిలో టమాట రూ.100కు పైగా పలకడం ఇదే తొలిసారి అని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ స్థాయిలో టమాట ధర ఉండడంతో కొంత మంది కొనుగోలు చేయకుండానే వెనకడుగు వేస్తున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా మటన్ కొనుగోలు చేయడానికి వచ్చిన ప్రజలు టమాట కోసం బారులు తీరారు. రేటు సెంచరీ దాటడంతో పావుకిలో, అరకిలోకి మించి కొనలేదు.

వృథాగా 'భగీరథ' నీరు



సమ్మక్క ఆర్చి వద్ద లీకేజీతో రోడ్డు పై వృథాగా పోతున్న నీరు

ఎస్ఎస్ తాడ్వాయి: మండల కేంద్రంలోని సమ్మక్క ఆర్చి ద్వారం వద్ద లీకేజీ ఏర్పడి మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నాయి. ఆర్చి ద్వారం వద్ద బీటీ రోడ్డు కింది నుంచి లీకేజీ ఏర్పడి నీరంతా రోడ్డుపై నుంచి వృథాగా పోతుంది. రోడ్డు నుంచి కెనరా బ్యాంకు వరకు వరదలా పోయి బ్యాంకు ఆవరణ ఎదుట నీరు నిల్వ ఉండటంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొద్ది నెలల నుంచి నీరు వృథాగా పోవడంతో బీటీ రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. లీకేజీ అరికట్టేందుకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు విన్నవించుకున్న పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సాక్షాత్తు అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం తిరిగే మండల కేంద్రంలో లీకేజీ అరికట్టడంలో అధికారులు విఫలమైతే మిగతా మారుమూల గ్రామాల్లోని పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బురదమయంగా మారిన కెనరా బ్యాంకు ఆవరణ

బకాయిల విడుదలలో జాప్యం

భూపాలపల్లి అర్బన్: ధనిక రాష్ట్రమంటూనే బకాయి బిల్లులతో జీతాల చెల్లింపులో తీవ్రజాప్యం చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెండెం మధుసూదన్, కుర్రి ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఆర్సీ బకాయిలు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు, సరెండర్ లీవ్స్ బకాయిలు, జెడ్పీ జీపీఎఫ్ లోన్లు, టీఎస్‌జీఎల్ఐ లోన్ల మెచ్యూరిటీ ఇంకా ప్రభుత్వం చెల్లించలేదని.. దీనికి తోడు సగటు ఉద్యోగ ఉపాధ్యాయుల కష్టార్జితమైన జీతం నెలాఖరులోపు జమకావడం లేదన్నారు. దీంతో సకాలంలో బ్యాంకులకు చెల్లించాల్సిన లోన్లు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు, వేతనాలు సకాలంలో చెల్లించి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు.

మహాసభను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి

చిట్యాల: జిల్లా కేంద్రంలో నేడు (శుక్రవారం) నిర్వహించే జిల్లా స్థాయి సన్నాహక మహాసభను విజయవంతం చేయాలని మహజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాజుల భిక్షపతి మాదిగ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు చేయలేదన్నారు. కావున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు మండలంలోని మేధావులు, విద్యార్థులు, యువకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్బండ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వ్యాస పున్నమి పుస్తకావిష్కరణ

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన నోముల రాజు రచించిన 'వ్యాస పున్నమి' పరిశోధనాత్మక వ్యాస సంపుటి అనే పుస్తకాన్ని గురువారం హైదరాబాద్‌లో పొట్టి శ్రీరాముల తెలుగు విశ్వ విద్యాలయం వీసీ తంగేడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టు రమేష్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజ హితానికి తోడ్పడేదే సాహిత్యం అని అన్నారు. ఈ వ్యాస పున్నమి అనే పుస్తకాన్ని రాజు రచించడం చాలా ఆనందదాయకమని అన్నారు. అందులో పలు వ్యాసాలు విలువైన పరిశోధనాత్మకంగా ఉన్నాయని పేర్కొన్నారు. వ్యాస పున్నమి పుస్తకంలో తెలుగు సాహిత్యంతో పాటు దళిత అభ్యుదయ, జానపద గిరిజన వ్యాసాలు సమాజానికి ఉపయోగపడుతాయని అన్నారు. ఇలాంటి రచనలు మరేన్నో రాయాలని ఈ సందర్భంగా నోముల రాజును అభినందించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

సాయిచంద్ మృతి తీరని లోటు

మల్హర్: తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ అధ్యక్షుడు సాయిచంద్ అకాల మరణం తీరని లోటు అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సాయిచందు ఆత్మకు శాంతి చేకురాలని మండలంలోని తాడిచర్ల హనుమాన్ సెంటర్ వద్ద, కొయ్యూరు సెంటర్‌లో గురువారం బీఆర్ఎస్ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, నివాళులర్పించారు. తెలంగాణ ప్రజానీకాన్ని పాటలతో ఉర్రతలూగించి గొప్ప కళాకారుడిగాపేరిందిన చందు పిన్న వయస్సులో గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, పీఏ సీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, కాళేశ్వరం దే వస్థానం డైరెక్టర్ బండి రాజయ్య పాల్గొన్నారు.

చిట్యాల: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, కవి గాయకుడు సాయిచంద్ గురువారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందాడు. దీంతో అతడి చిత్రపటానికి మండల కేంద్రంలో మండల కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు చింతల రమేష్ మాట్లాడుతూ సాయిచందు మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక పాటలు రాసి, పాడారని గుర్తుచేశారు. మండల కళాకారులు దాసారపు నరేష్, మ్యాదరి సునీల్, పుల్ల ప్రతాప్, పుల్ల సతీష్, మాసు రమేష్, కేతపాక సదానందం, దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాటారం: కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు

టేకుమట్ల: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, గాయకుడు సాయిచంద్ మృతి చెందడంతో గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి మాట్లాడుతూ.. ధూంధాం కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వామిగా ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు అందె కుమార్, దేవేందర్, తిరుపతి, వెంకటేష్, రాజు, శ్రీధర్, సత్తి, కిరణ్, నాగరాజు, బాలు, రమేష్, సంపత్, భిక్షపతి, బోయిని తిరుపతి పాల్గొన్నారు.

కాటారం: తెలంగాణ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్, కళాకారుడు సాయిచంద్ మృతికి సంతాపంగా గురువారం రాత్రి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆయన మృతి తెలంగాణ రాష్ట్రానికే తీరని లోటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధు ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సర్పంచ్‌లు నాయిని శ్రీనివాస్, రాజమౌళి, నాయకులు కుడుదుల రాజబాబు, జోడు శ్రీనివాస్, ఆయిలి రాజబాబు, పంతకాని సద్వలి, దబ్బెట రాజేశ్, బొడ్డు రాజబాబు, ఊర వెంకటేశ్వరరావు, వెంకటస్వామి ఉన్నారు.



చిట్యాలలో..



టేకుమట్లలో..



మల్హర్‌లో..

ఘనంగా బీరప్ప బోనాలు

భూపాలపల్లి రూరల్: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని ఉన్న బీరప్ప స్వామికి కురుమలు బోనాలు సమర్పించారు. గుడి వద్దకు కురుమలు డోలు చప్పుళ్ల తో ఊరేగింపుగా వచ్చారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద పిక్కల సారయ్య, గుడి పూజారి కోరే సుధాకర్, కురుమ సంఘం సీనియర్ నాయకులు చేవల్ల మల్లయ్య, చేరాలు, కుమార్, మల్లయ్య, కృష్ణమూర్తి, కురుమ యూత్ నాయకులు అమృత అశోక్, లక్ష్మణ్, రాజయ్య, కొమురయ్య పాల్గొన్నారు.



మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు